బహుమతుల ప్రదానం

కలెక్టరేట్, అక్టోబర్ 4 : అంతర్జాతీయ సీనియర్ సిటిజన్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని సీనియర్ సిటిజన్లకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. నగరంలోని సీనియర్ సిటిజన్ల డేకేర్ సెంటర్‌లో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన ఈ కార్యక్రమంలో గెలుపొందిన వారితో పాటు సీనియర్ సిటిజన్లు సముద్రాల జనార్దన్‌రావు, పెండ్యాల కేశవరెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, నరసింహారెడ్డి, భగవాన్‌రెడ్డి, విశ్రాంత ఆర్డీవో రామకృష్ణారెడ్డి, బొంపల్లి మోహన్‌రెడ్డి, సత్యనారాయణ, వ్యాపారి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

హుజూరాబాద్ టౌన్, అక్టోబర్ 4: పట్టణంలోని 25వ వార్డులో శుక్రవారం సీసీరోడ్డు పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పట్టణ ప్రజల సౌకర్యం కోసం రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో వార్డు సభ్యుడు కిషన్ ముందుంటారని తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ కొలిపాక నిర్మలాశ్రీనివాస్, కమిషనర్ సమ్మయ్య, వార్డు కౌన్సిలర్ కిషన్, వార్డు సభ్యులు, ఏఈ సాంబరాజు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మృతి

రాంనగర్, అక్టోబర్ 4 : నగరంలోని సుభాష్‌నగర్‌కు చెందిన ఓ వ్యక్తి మద్యానికి బానిసై ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. త్రీటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుభాష్‌నగర్‌కు చెందిన ఆకుల నరేశ్ (38) కొంత కాలంగా మద్యానికి బానిసై, ఏ పని చేయకుండా ఇంటి వద్దే ఉంటున్నాడు. ఈ క్రమంలో గురువారం ఇంటి నుంచి వెళ్లిన నరేశ్, గడ్డిమందు తాగానని బంధువులకు ఫోన్ చేసి చెప్పగా, వారు వెంటనే వెళ్లి అతడిని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం నరేశ్ మృతి చెందాడు. అతడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. నరేశ్ భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ జాన్‌రెడ్డి తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331783-All

CHANGE OF NAME
I, S. SHANKAR S/o. SARLA ELLAIAH, R/o. H.No. 3-35, Kapulapalli village of Peddapalli mandal & district. TG, have Changed my name as SARLA SHANKAR S/o: SARLA ELLAIAH for all purpose.

DASARA OFFER
★Invest 15 Lakhs and get Monthly Income 10,000/- for more details Contact: Dr. Financial Consultants. 8106826332, 9391665516.
NT-333073

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

నగరంలోని శ్రీచైతన్య కళాశాలలో బతుకమ్మలతో విద్యార్థినులు

తిమ్మాపూర్ : ఎల్ఎండీ కాలనీలోని శ్రీచైతన్య కళాశాలలో బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న విద్యార్థినులు

ఘనంగా బతుకమ్మ సంబురాలు

నగరంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న టీఎన్జీవో నాయకులు, ఉద్యోగులు

కార్పొరేషన్/ కొత్తపల్లి/ కమాన్‌చౌరస్తా/ తిమ్మాపూర్/ హుజూరాబాద్ టౌన్, అక్టోబర్ 4: జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ సంబురాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా మూడో రోజు శుక్రవారం కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో మహిళా ఉద్యోగులు, అధికారులు బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, డిప్యూటీ కమిషనర్ స్వరూపారాణి, మహిళా ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు. నగరంలోని టీఎన్జీవోస్ భవన్‌లో టీఎన్జీవోస్ యూనియన్ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబురాల్లో జిల్లాలోని అన్ని విభాగాల నుంచి మహిళలు పాల్గొని ఆడిపాడారు. వేడుకలకు కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్ కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారం శ్రీనివాస్‌రెడ్డి, సంగెం లక్ష్మణ్‌రావు, నాయకులు నరసింహస్వామి, కిరణ్‌కుమార్‌రెడ్డి, శారద, హర్మీందర్‌సింగ్, సుమంత్ రావు, రాజేశ్ భరద్వాజ్, కిషన్‌తో పాటు అన్ని విభాగాల నుంచి జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలో శ్రీచైతన్య జూనియర్ కళాశాలల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేశ్ రెడ్డి హాజరై, విద్యార్థులకు బతుకమ్మ విశిష్టతను వివరించారు. అనంతరం విద్యార్థినులు కళాశాల ప్రాంగణంలో బతుకమ్మ ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో డీన్ జగన్‌మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు. తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీకాలనీలోని శ్రీ చైతన్య ఇంజినీరింగ్, ఫార్మసీ కళాశాలల్లో విద్యార్థినులు బతుకమ్మలు పేర్చి, సంప్రదాయ దుస్తుల్లో ఆడిపాడి అలరించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేశ్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను మరవద్దని సూచించారు. కార్యక్రమంలో డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ శశికాంత్, లైబ్రేరియన్ గొంటి రమేశ్, అన్ని శాఖల హెచ్‌వోడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని కోర్టు ఆవరణలో నిర్వహించిన బతుకమ్మ సంబురాలకు హుజూరాబాద్ ఇన్‌చార్జి సీనియర్ సివిల్ జడ్జి కె. వెంకటేశ్, మున్సిఫ్ మెజిస్ట్రేట్ జి.స్వాతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మహిళా న్యాయవాదులు, కోర్టు మహిళా ఉద్యోగులు రంగురంగు పూలతో బతుకమ్మలను అలంకరించారు. న్యాయవాదుల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోస్కుల శ్రీనివాస్, బత్తుల తిరుపతి, బండి రమేశ్, ఏజీపీ గుర్రం శ్రీనివాస్, ముక్కెర రాజు, నల్ల భూమిరెడ్డి, బండి కళాధర్, లక్ష్మణమూర్తి, శ్రీధర్ బాబు, ముస్తఫా, సాంబమూర్తి, ఎం సదయ్య, నూతల శ్రీనివాస్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో బతుకమ్మ ఆడుతున్న కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, డిప్యూటీ కమిషనర్ స్వరూపారాణి

హుజూరాబాద్ కోర్టు ఆవరణలో బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న మున్సిఫ్ మెజిస్ట్రేట్ జి.స్వాతి

కాలువ పనులు గడువులోగా పూర్తి చేయాలి

గుంతలుపడ్డ రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సత్యం

చొప్పదండి, అక్టోబర్ 4: గుమ్లాపూర్ వద్ద చేపట్టిన మోతె కాలువ పనులు గడువులోగా నాణ్యతా ప్రమాణాలు పాటించి పూర్తి చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశించారు. మండలంలోని గుమ్లాపూర్‌లో కొనసాగుతున్న వరదకాలువ పనులను ఆయన పరిశీలించారు. అంతకు ముందు కరీంనగర్–లక్షెట్టిపేట ప్రధాన రహదారిలోని రుక్మాపూర్–ఆర్నకొండ రహదారిపై ఏర్పడిన గుంతలను పరిశీలించారు. వాహనదారులు పడుతున్న ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, రెండు మూడు రోజుల్లో మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

నక్క బాట ఏర్పాటు చేయాలని వినతి

చొప్పదండి, అక్టోబర్ 4: పట్టణంలోని శివకేశవ ఆలయానికి వెళ్లేందుకు వీలుగా నక్క బండ్ల బాట సర్వే జరిపి దారి ఏర్పాటు చేయాలని సమ్మక్క, సారలమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు శుక్రవారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఇక్కడ కమిటీ సభ్యులు చీకట్ల లచ్చయ్య, కుమార్, చేపూరి సత్యనారాయణ, బత్తిని ప్రశాంత్, గుర్రం హన్మంతరెడ్డి, దూస రాము, గుర్రం ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీ శిశు మందిర్ అభివృద్ధికి సహకరిస్తా: కేంద్రమంత్రి

విద్యానగర్, అక్టోబర్ 4: విద్యా బోధనలో విశేషమైన కృషి చేస్తున్న సరస్వతీ శిశు మందిర్ పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. పాఠశాల ప్రతినిధి బృందం కేంద్ర సహాయ మంత్రిని కలిసి వినతి పత్రం అందించగా, ఆయన శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలను త్వరలో సందర్శించి అభివృద్ధికి తోడ్పడుతానని పేర్కొన్నారు. కార్యక్రమంలో సరస్వతీ శిశు మందిర్ విద్యాపీఠం పాలకమండలి సభ్యులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బల్మూరి కరుణాకర్ రావు, కార్యదర్శి ఇంజినీర్ కోల అన్నారెడ్డి, కొండా గంగాధర్, తాటి రాజేశ్వరరావు, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, ప్రధాన ఆచార్యుడు సముద్రాల రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

పురాతన ఆలయ అభివృద్ధికి బండి హామీ

రామడుగు, అక్టోబర్ 4 : గుండిలోని పురాతనమైన వేణుగోపాల స్వామి ఆలయ అభివృద్ధికి కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజ్‌కుమార్ హామీ ఇచ్చారు. గుండి గ్రామానికి చెందిన ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శుక్రవారం జిల్లా కేంద్రంలోని మహాశక్తి ఆలయంలో కేంద్ర సహాయమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి, వేణుగోపాల స్వామి ఆలయ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన బండి సంజయ్, ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు నిధులు విడుదల చేస్తానని హామీ ఇచ్చారు. కాగా, అభివృద్ధికి చేయూతనందిస్తానని హామీ ఇచ్చిన కేంద్ర సహాయమంత్రికి కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మడ్డి అంజయ్య, వైస్ చైర్మన్లు పొన్నం శ్రీనివాస్‌గౌడ్, మ్యాకల నాగరాజు, సభ్యులు రాజశేఖర్, అభిషేక్, సాయికిరణ్ తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

తిమ్మాపూర్, అక్టోబర్ 4: మండలంలోని ఎల్ఎండీకాలనీలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిమ్మాపూర్ మండలానికి చెందిన 81 మంది లబ్ధిదారులకు రూ.21 లక్షల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అందజేశారు. అనారోగ్యం పాలైన పేదలకు సీఎంఆర్ఎఫ్ వరంలాంటిదని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మొరపల్లి రమణారెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక

కొత్తపల్లి, అక్టోబర్ 4 : రంగారెడ్డి జిల్లాలో ఈనెల 9 నుంచి 11 వరకు జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ హ్యాండ్‌బాల్ పోటీలకు వివేకానంద డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థి జి. తిరుమలేశ్ ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ పి. శ్రీనాథ్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా జట్టు తరపున తిరుమలేశ్ రాష్ట్ర పోటీల్లో పాల్గొంటారన్నారు. విద్యార్థిని కరస్పాండెంట్ వి. ఆగం రావు, ప్రిన్సిపాల్ డా. సిహెచ్ శ్రీనివాస్, శ్రవణ్‌కుమార్, సంపత్‌కుమార్ అభినందించారు.

ప్రభుత్వానికి, పట్టభద్రులకు మధ్య వారధిలా నిలుస్తా

అల్కాపురిలో వాకర్స్‌తో నరేందర్ రెడ్డి

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 4: రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే ఉద్యోగ, నిరుద్యోగ సమస్యలపై నిరంతరం పోరాడుతానని ఎమ్మెల్సీ అభ్యర్థి వీ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అల్కాపురి కాలనీ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వానికి–పట్టభద్రుల మధ్య వారధిగా నిలిచి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

నిరుద్యోగుల సమస్యల పరిష్కారంలో ముందుంటా

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 4 : జిల్లా కేంద్రంలోని ఎస్సారార్ కళాశాల మైదానంలో ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా వాకర్స్‌తో మాట్లాడారు. పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఉద్యోగులు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారంలో ముందుంటానని చెప్పారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఎస్సారార్ కళాశాల మైదానంలో శేఖర్ రావు

డిజిటల్ సర్వేలో వివరాలు వెల్లడించాలి

కొత్తపల్లి: సర్వే తీరును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, ఇతర అధికారులు

కొత్తపల్లి, అక్టోబర్ 4 : మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న డిజిటల్ సర్వేలో పట్టణంలోని అన్ని కుటుంబాలకు చెందిన వ్యక్తులు పూర్తి వివరాలు వెల్లడించాలని మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు సూచించారు. శుక్రవారం 12వ వార్డులో జరుగుతున్న సర్వే తీరును అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పట్టణంలోని అన్ని వార్డుల ప్రజలు తమ కుటుంబ సభ్యుల పాస్‌పోర్టు సైజు ఫొటో, ఆధార్, రేషన్ కార్డు వివరాలు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో కె.మహేశ్వర్, కమిషనర్ వేణుమాధవ్, కౌన్సిలర్ వేముల కవిత, కట్ల సుధాకర్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

నేదునూర్‌లో..

తిమ్మాపూర్ రూరల్, అక్టోబర్ 4: మండలంలోని నేదునూర్‌లో తహసీల్దార్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటా డిజిటల్ సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంపీవో సురేందర్, ఏవో సురేందర్ రెడ్డి, ఆర్ఐ రజనీకుమార్ పాల్గొన్నారు.

వినికిడి యంత్రాలను అందజేసిన ఎమ్మెల్యే

గంగాధర, అక్టోబర్ 4 : బూరుగుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బొమ్మకంటిపల్లి గ్రామానికి చెందిన జాగిరపు సత్తవ్వ, బాసవేణి నర్సవ్వ, సుంకె మధురవ్వకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వినికిడి యంత్రాలు అందజేశారు. గత నెల గ్రామంలో అభివృద్ధి పనులను ప్రారంభించడానికి వచ్చిన ఎమ్మెల్యేను కలిసిన వారు, తమకు వినికిడి సమస్య ఉందని, వినికిడి యంత్రాలు ఇప్పించాలని కోరారు. ఈ క్రమంలో శుక్రవారం ఆయన కరీంనగర్‌లోని తన నివాసంలో ముగ్గురికి వినికిడి యంత్రాలను అందజేయగా, ఎమ్మెల్యేకు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ నాయకులు గడ్డం అంజయ్య, భైరిశెట్టి సంపత్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

రామడుగు, అక్టోబర్ 4: మండలంలోని వెదిర గ్రామానికి చెందిన నిరుపేద సామల రాజు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, అతడిపై ఆధారపడిన భార్య ముగ్గురు పిల్లలతో పాటు వృద్ధులైన తల్లీదండ్రికి దుబాయ్ ఎల్లాల శ్రీనన్న సేవా సమితి అండగా నిలిచింది. రాజు మృతి చెందిన విషయాన్ని దుబాయ్‌లో ఎల్లాల శ్రీనన్న సేవాసమితి సభ్యుడైన కొండపత్రి నరేశ్.. సేవాసమితి అధ్యక్ష కార్యదర్శులు రవి డేవిడ్, బొమ్మిడి బాలు దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే వారు జగిత్యాల జిల్లా సామాజిక సేవకుడు, పిల్లల వైద్యుడు డా.ఎల్లాల శ్రీనివాస్‌రెడ్డికి సమాచారం ఇచ్చారు. ఆయన, సమితి సభ్యులతో మాట్లాడి, శుక్రవారం బాధిత కుటుంబానికి 20వేల రూపాయలను అందించారు. కార్యక్రమంలో సేవాసమితి వ్యవస్థాపకుడు, నరసింహునిపేట మాజీ సర్పంచ్ నెరువట్ల బాబు స్వామి, సమితి ప్రధాన కార్యదర్శి చిలుముల రమేశ్, కన్నం బుచ్చయ్య ఉన్నారు.

ఎస్ఐని సన్మానించిన విశ్వబ్రాహ్మణ సంఘం

రామడుగు, అక్టోబర్ 4 : రామడుగు మండల విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు మండల పోలీస్‌స్టేషన్‌కు కొత్తగా వచ్చిన ఎస్ఐ శేఖర్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ శాలువా కప్పి సత్కరించారు. ఇక్కడ వోపా చొప్పదండి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు శ్రీరామోజు మధుసూదనాచారి, సంఘం మండలాధ్యక్షుడు మ్యాడారపు వీరయ్య, ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, సభ్యులు కట్ట రవీందర్, వడ్లూరి రాజు, గోపాల్‌రావుపేట అధ్యక్షుడు అశోక్ తదితరులు ఉన్నారు.

జీపీ సిబ్బందికి కంటి వైద్య శిబిరం

శంకరపట్నం, అక్టోబర్ 4: మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీల మల్టీపర్పస్ సిబ్బందికి ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా నేత్ర వైద్య నిపుణుడు డాక్టర్ రఘోత్తం రెడ్డి ఆధ్వర్యంలో జీపీ సిబ్బందికి ఉచిత కంటి పరీక్షలు చేశారు. అవసరమైన మందులను అందజేశారు. కాటరాక్ట్ సర్జరీలు అవసరమైన వారికి రిఫర్ చేశారు. కార్యక్రమంలో హుజూరాబాద్ డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ చందు, వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్‌కుమార్, సీహెచ్‌వో భాస్కర్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దుర్గాభవానీ నవరాత్రోత్సవాలు

దుర్గాభవానీకి విశేష హారతులిస్తున్న అర్చకుడు

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 4: నగునూర్ గ్రామంలోని పరివార సమేత దుర్గాభవానీ ఆలయంలో దుర్గాభవానీ నవరాత్రులు వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా రెండో రోజు శుక్రవారం దుర్గాభవానీ అమ్మవారు మహేశ్వరీ అలంకరణలో నంది వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ధర్మాధికారి, వేదపండితుడు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష హారతులిచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో యజ్ఞశాలలో చండీహోమం ప్రారంభించారు. భవానీ దీక్ష స్వాములకు ప్రత్యేకంగా అన్నప్రసాద వితరణ చేశారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ వంగళ లక్ష్మణ్, ఆలయ కమిటీ బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు. అలాగే చామనపల్లి గ్రామంలోని ఉమా మహేశ్వర ఆలయంలో అర్చకుడు రవీంద్ర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని గాయత్రీ మాతగా అలంకరించి, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయన కమిటీ చైర్మన్ గర్వంధ రాజాగౌడ్, ఉత్సవ కమిటీ చైర్మన్ మహిపాల్ రెడ్డి, అరెల్లి శేఖర్, మహేశ్‌పటేల్, దూడం శ్రీనివాస్, సాయి కృష్ణయాదవ్, అశోక్, ప్రవీణ్‌యాదవ్, కుమార్, రమేశ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

శ్రీదుర్గాదేవి అమ్మవారికి వెండి కిరీటం బహూకరణ

మానకొండూర్ రూరల్, అక్టోబర్ 4: మండలంలోని మద్దికుంటలో శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా శ్రీ ప్రగతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గాదేవికి శుక్రవారం గ్రామానికి చెందిన పెందోట శరత్ కుమార్ దాదాపు రూ.12 వేల విలువైన వెండి కిరీటాన్ని బహూకరించారు. అమ్మవారికి కిరీటాన్ని బహూకరించిన శరత్ కుమార్‌ను పలువురు గ్రామస్తులు, భక్తులు అభినందించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల కోసం కొత్తగా ఓటరు నమోదు చేసుకోవాలి

కలెక్టరేట్, అక్టోబర్ 4 : రాబోయే పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో ఓటు వేసేందుకు నవంబర్ 21లోపు పట్టభద్రులైన వారితో పాటు గతంలో ఓటు హక్కు ఉన్న వారు కూడా కొత్తగా నమోదు చేసుకోవాలని అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ తెలిపారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదుపై శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఉపాధ్యాయసంఘాల ప్రతినిధులు, పలు రాజకీయ పార్టీల నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ పద్ధతుల్లో సెప్టెంబర్ 30 నుంచి ఓటరు నమోదు ప్రక్రియ మొదలైనట్లు వెల్లడించారు. గత ఆరేళ్లలో మూడేళ్లు టీచరుగా పనిచేసిన వారు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఆఫ్‌లైన్‌లో ఓటరు దరఖాస్తు పత్రాలను తహసీల్ కార్యాలయాల్లో అందించాలని సూచించారు. ఈప్రక్రియకు ఏఈఆర్‌వోలుగా తహసీల్దార్లు, ఆర్డీవోలు, నాయబ్ తహసీల్దార్లు, గెజిటెడ్ అధికారులుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నాయకుల అభిప్రాయాలను ఆమె నమోదు చేసుకున్నారు. సమావేశంలో పలుపార్టీల ప్రతినిధులు హాజరయ్యారు.

ఎమ్మెల్సీ ఓటరు నమోదు కేంద్రం ఏర్పాటు

మానకొండూర్ రూరల్, అక్టోబర్ 4: మానకొండూర్ తహసీల్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్సీ (గ్రాడ్యుయేట్స్, టీచర్స్) ఓటరు నమోదు కేంద్రాన్ని తహసీల్దార్ రాజేశ్వరి ఏర్పాటు చేసి, పరిశీలించారు. పట్టభద్రుల ఓటరు నమోదుకు ఫారం 18, టీచర్స్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు ఫారం 19ను పూర్తి వివరాలను నింపి కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ఇక్కడ ఎలక్షన్ నయాబ్ తహసీల్దార్ రాకేశ్, సీనియర్ అసిస్టెంట్ సమీన, జూనియర్ అసిస్టెంట్ జ్యోతి, సిబ్బంది ఉన్నారు.

నేడు కాకా జయంతి వేడుకలు

కలెక్టరేట్, అక్టోబర్ 4 : కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు శనివారం అధికారికంగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ సమావేశమందిరంలో జరుగుతాయని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె పేర్కొన్నారు.

కలెక్టరేట్‌లో పోచంపల్లి ఇక్కత్ వస్త్ర ప్రదర్శన

కలెక్టరేట్, అక్టోబర్ 4: ఈనెల 7,8 తేదీల్లో కలెక్టరేట్ ప్రాంగణంలో చేనేత,జౌళి శాఖ ఆధ్వర్యంలో పోచంపల్లి ఇక్కత్ వస్త్రాల విక్రయ, ప్రదర్శన కార్యక్రమం నిర్వహించనున్నట్లు చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకుడు కె.విద్యాసాగర్ తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రదర్శన కొనసాగనుండగా, ఆసక్తి గలవారు తిలకించి, వస్త్రాలు కొనుగోలు చేయవచ్చని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

తిమ్మాపూర్ రూరల్, అక్టోబర్ 4: మండలంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో కంప్యూటర్ టాలీలో ఉచిత శిక్షణ కోసం ఉమ్మడి కరీంనగర్ జిల